రాగం : సింధు భైరవి (క), భైరవి (హిం)
తాళం : ఆది (క), కహరువా (హిం)

రచన : ఉషాకాంత్
సంగీతం : ఉషాకాంత్
గానం : ఉషాకాంత్, వేదవతి ప్రభాకరరావు

# 23. ఒక మది మహతీ నాద సుధ

ప॥ ఒక మది మహతీ నాద సుధ
చిలికిన దట యిల రామకథ
రామకథ శ్రీరామకథ ॥ఒక మది॥

చ॥1 ఉడుత మనసున్న స్వామి కరుణించు
కలత పడనీక కడలిని దాటించు
మంగళకరమట ఆ పాదుకలు
తలనిడుకొనునట ఏడేడు లోకాలు ॥ఒక మది॥

చ॥2 గౌతమి గంగ పంచవటీ సీమ
నీ పద ధూళిలో పులకించంగ
అడవి అయోధ్యగ విరబూచేనంట
అతడున్నచోటంత ఆనందమేనంట ॥ఒక మది॥

చ॥3 మానవత్వమే రామతత్త్వమట
మనిషి మనీషిగ మనలో తానట
మహనీయులకు మాననీయుడట
మహిలో మనకే దేవదేవుడట ॥ఒక మది॥